# ఇందిరమ్మ డెయిరీ ఏర్పాటు చేస్తా



**మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతాం**

**చిన్న మండవ గ్రామానికి ఆర్టీసీ బస్సు వేయిస్తాను**

**చింతకాని మండలంలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

సూర్య మేజర్ న్యూస్ : స్వయం సహాయక సంఘంలో ఉన్న మహిళ సభ్యులను పారిశ్రామిక వేత్తలు గా తీర్చిదిద్దడమే లక్ష్యంగానియోజకవర్గంలో ఇందిరమ్మ డెయిరీ ని ఏర్పాటు చేయడానికి కసరత్తు మొదలైందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం చింతకాని మండలం నాగుల వంచ గ్రామంలో రైతు వేదిక భవనాన్ని డిప్యూటీ సీఎం ప్రారంభించారు.

2లో...

తెలుగు దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం 28, జనవరి 2024






## మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## గ్రామ గ్రామాన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు అపూర్వ స్వాగతం

సూర్య బ్యూరో/మధిర మేజర్ న్యూస్: మధిర నియోజవర్గ సమగ్ర అభివృద్ధి బాధ్యత నాది అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరో సారి స్పష్టం చేశారు. శనివారం మధిర మండలంలోని బయ్యారం గ్రామంలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మాణం చేసిన తరగతి గదులను ప్రారంభించారు. అదేవిధంగా డిజిటల్ విద్యా బోధనకు సంబంధించిన కంప్యూటర్లను ప్రారంభించారు. నిదానపురం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించారు.

2 లో..





# లంకపల్లి రెసిడెన్షియల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ..

సంక్షేమ వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి

హాస్టల్ సమస్యలు పరిష్కరిస్తామని హామి

సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి



2లో...

## ఖమ్మంలో పలువురు సిఐల బదిలీ

ఖమ్మం సూర్య ప్రతినిధి: ఖమ్మం నగరంలోని నాలుగు పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు బదిలీ అయినారు వన్ టౌన్ సి ఐ గా ఉదయ్ కుమార్, రానుండగా ప్రస్తుత సిఐ స్వామి సిసిఆర్బి ఖమ్మం కు బదిలీ అయ్యారు టూ టౌన్ సి ఐ గా బాలకృష్ణ, ప్రస్తుత సీఐ కుమారస్వామి ఐజీ ఆఫీసు కు అటాచ్ త్రీ టౌన్ సిఐ గా రమేష్, ప్రస్తుత సీఐ సత్యనారాయణ డి సి ఆర్ బి ఖమ్మం కు బదిలీ ఖానాపురం హావేలి సీఐ గా భాను ప్రకాష్, ప్రస్తుత సీఐ శ్రీహరి ఐజీ ఆఫీసు కు అటాచ్.

## జీళ్ళచెరువులో అక్రమ మట్టి తరలింపు నిజమే



2లో...

రైతులను విచారించిన తహసీల్దార్ సంపత్ కుమార్...

ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పిన తహసీల్దార్..

## వైరా లయన్స్ కంటి హాస్పటల్ కు

# ఇంటర్నేషనల్ గుర్తింపు

వైరాసూర్యమేజర్ న్యూస్: వైరా లయన్స్ ఐ కంటి హాస్పటల్ పేదలకు అభాగ్యులకు అండగా ఉంటూ ఎంతోమందికి కంటి వెలుగులు ప్రసాదించిన లయన్స్ ఐ హాస్పిటల్ సేవలు కు లయన్స్ ఇంటర్నేషనల్ లో గుర్తింపు లభించిందని లయన్స్ ఐ హాస్పటల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తెలిపారు లయన్స్ ఐ హాస్పిటల్ 2007లో ఆరంభమైంది.

కదిలోచ్చిన మానవత్వం

కళ్ళల్లో వెలుగులు నింపిన దాతృత్వం

వైరా లయన్స్ ఐ హాస్పిటల్ లో నిరుపేదలకు అండగా కంటి సేవలు



2లో...



2లో...

## డీసీసీబీ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం!

**అధికారికంగా వెల్లడి కానీ ఫలితం!**

ఖమ్మం సూర్యా ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తరువాత మున్సిపల్, మండల పరిషత్ చైర్మన్లు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులపై అవిశ్వాస తీర్మానాలు పలు జిల్లాల్లో జోరందుకోగా తాజాగా ఉమ్మడి ఖమ్మం జిల్లాను ఆ సెగ తాకింది ఉమ్మడి ఖమ్మం జిల్లాకేంద్ర సహకార బ్యాంకు (డిసిసిబి)చైర్మన్ కూరాకుల నాగభూషణం పై ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న వేపకుంట్ల వెంకటాయపాలెం ప్రాథమిక సహకార పరపతి సంఘం (పిఏసిఎస్)లో

సూర్య
ఆదివారం 28 జనవరి 2024

# ఉత్తమ సర్పంచ్‌గా తాటి కార్యదర్శిగా అంజయ్య





**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**
ఖమ్మంలోని పరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం జరిగిన రిపబ్లిక్ డే వేడుకలలో సత్తుపల్లి మండలం యాతాలకుంట సర్పంచ్ తాటి మోహన్ రావు, కార్యదర్శి అంజయ్యలు ఉత్తమ సర్పంచ్, కార్యదర్శులుగా కలెక్టర్ వి.పి గౌతమ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.ప్రశంసా పత్రాలు అందుకున్న సర్పంచ్, కార్యదర్శులను ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్, గ్రామస్థులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెచ్చా రాంప్రసాద్,రాయల శ్రీకాంత్ తదితరులున్నారు.

# రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన నారాయణ ఒలంపియాడ్ విద్యార్థి



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**
స్థానిక కవిరాజ్ నగర్ వీధి -13 గల నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న దారా మిథిలేష్ ఈనెల 23 నుండి 25 హైదరాబాద్ జిల్లా బోరంపేట నిర్వహించిన 67 వ స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలలో అండర్- 14 బాలురు విభాగంలో రింక్ -1 విభాగంలో ద్వితీయ బహుమతి, రోడ్-1 విభాగంలో తృతీయ బహుమతి సాధించటం పట్ల నారాయణ విద్యాసంస్థల ఖమ్మం జిల్లా ఎజిఎం ఎస్.వేణుగోపాల్ హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ మాట్లాడుతూ పథకాలు సాధించిన మిధిలేష్ ను అభినందించడంతోపాటు విద్యతోపాటు క్రీడారంగంలో తమ ప్రతిభను కనబరిచే విధంగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్-పున్నం చందర్, కిరణ్, పి ఈ టీ చందు, కిషోర్ తో పాటు విద్యార్థి తల్లిదండ్రులు వంశీకృష్ణ, శశికళ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# చెకుముకి టెస్ట్‌లో టాలెంట్ విద్యార్థుల ప్రతిభ



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**
జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శనివారం మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలలో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థులు జలదాని తన్మయి శ్రీజ,సి.హెచ్. రామ్ తేజ, బొల్లోజు సాత్విక్ సాయి, సంపత్ లు తృతీయ స్థానం సాధించారని కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. తృతీయ స్థానం సాధించిన విద్యార్థులకు షీల్డ్ , ప్రశంసా పత్రాలు జనవిజ్ఞాన వేదిక సత్తుపల్లి బృందం వాళ్లు అందజేశారు. విజయం సాధించిన విద్యార్థులను టాలెంట్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం అభినందించింది.

# ఆర్జేసి విజయ పరంపరను కొనసాగించండి

## -బిఇష్టపడి చదివితే దేనినైనా సాధించ వచ్చు:గుండాల కృష్ణ

## -బిఘనంగా ఆర్జేసి జూనియర్ కళాశాల ఫెయిర్ వెల్ డే వేడుకలు














**ఖమ్మం-సూర్య మేజర్ న్యూస్**
ఖమ్మం నగరంలోని ట్రంక్ రోడ్ ప్రాంతం లో గల ఆర్జేసి డిగ్రీ కళాశాల గత 25 సంవత్సరాలు గా కొనసాగిస్తున్న విజయాల పరంపరను ప్రస్తుత విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థులు కూడా కొనసాగించాలని కళాశాల చైర్మన్, ప్రముఖ విద్యా వేత్త గుండాల కృష్ణ పిలుపు నిచ్చారు. కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థుల ఫెయిర్ వెల్ పార్టీ వేడుకలు శని వారం స్థానిక ఎం.బి. గార్డెన్స్ ఫంక్షన్ హాలులో ఉత్సాహ పూరిత వాతావరణం లో విద్యార్థుల కేరింతల నడుమ ఉల్లాసం గా జరిగాయి.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం మంచి ఉద్దేశ్యం తో ప్రారంభించ బడిన ఆర్జేసి కళాశాల అనేక విజయాలు సాధించి%శీ%దని తెలిపారు.తమ కళాశాలలో విద్యను అభ్యసించి సైంటిస్టులు గా, బ్యాంకర్లు గా ప్రభుత్వ ఉద్యోగులు గా, క్రీడాకారులుగా, కళాకారులుగా దేశ, విదేశాల్లో స్థిర పడిన వారు ఎంతో మంది ఉన్నారని తెలిపారు. ఇది తమకు గర్వకారణం అని పేర్కొన్నారు.అదేవిదంగా వరుసగా రెండు సంవత్సరాల పాటు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. అంతే కాకుండా తమ కళాశాలలు సామాజిక కార్య క్రమాలలో కూడా అగ్రభాగాన ఉంటాయన్నారు. ఈ అంశాలకు అంకిత భావం, అనుభవం ఉన్న తమ అధ్యాపకులే కారణమన్నారు.విద్యార్థులు చదువును ఇష్టపడి చదివితే దేనినైనా సాధించ వచ్చు అని అన్నారు.పేదరికం, తెలివి చదువుకి అడ్డు కానే కాదు అన్నారు. నిరుపేద కుటుంబాలకు, తెలివి తక్కువ గా ఉన్న ఎంతోమంది విద్యార్థులు ఐఎఎస్ లుగా,ఇతర ఉన్నత అధికారులు గా ఎంతో మంది విద్యార్థులు స్థిర పడ్డారని తెలిపారు.దీనికి పట్టుదల తో కూడిన కృషే కారణమని తెలిపారు. ప్రస్తుత సంవత్సర%శీ%విద్యార్థులు కూడా ఆ ఒరవడి ని కొనసాగించి జీవితంలో స్థిర పడి తల్లిదండ్రుల కలలు నెరవేర్చే వారీగా తయారు కావాలని సూచించారు. విద్యార్థులు చదువుకునేందుకు తన సహాయ సహకారాలు ఎల్ల వేళలా ఉంటాయని స్పష్టం చేశారు.అనంతరం ఈ విద్యా సంవత్సరం పలు విభాగాలలో గెలుపొందిన పలువురు విద్యార్థులకు,తెలుగు అధ్యాపకులు నరేష్ ఆధ్వర్యం లో తెలుగులో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.చివరగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన క్లాసికల్, వెస్టన్,బ్రేక్,గ్రూప్, సోలో తదితర డ్యాన్సులు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఆర్జేసి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీపతి,ఇంచార్జ్ టి.ఉపేందర్ ,డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.లింగయ్య, కళాశాల ఇంచార్జ్ వెంకటరెడ్డి లతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు...

# సౌత్ ఇండియా వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థిని

## -అభినందించిన తెలంగాణ రాష్ట్ర డిప్యూటి సి.యం. మల్లు బట్టి విక్రమార్క

## -బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో బేబి మానిటరింగ్ సిస్టంతో రెజొనెన్స్ శ్రీనగర్ ప్రభంజనం



**ఖమ్మం, సూర్య(మేజర్, న్యూస్)**
స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్ విద్యార్థిని డి.శ్రీవల్లి, 9వ తరగతి రాష్ట్రస్థాయిలో జరిగిన బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ చూపించి సౌత్ ఇండియా వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం జరిగినది. ఈ సందర్భంగా డి.శ్రీవల్లిని పలువురు అభినందించారు. తెలంగాణ రాష్ట్ర డిప్యూటి సి.యం.శ్రీ మల్లు బట్టి విక్రమార్క మాట్లాడుతూ ఖమ్మం జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి, రాష్ట్రస్థాయి నుంచి దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు శ్రీవల్లి ఎన్నిక కావడం అనేది చాలా గొప్ప విషయం అని ఈ ప్రాజెక్ట్ వలన తల్లిదండ్రులు వారి వారి పనులు చేసుకుంటూ శిశువుల పర్యవేక్షణకు బేబి మానిటరింగ్ సిస్టమ్ ఎంతో అద్భుతమైన పరిష్కారాన్ని చూపిస్తుందని కొనియాడారు.అంత గొప్ప కీర్తిని పొందేవిధంగా విద్యార్థులకు చక్కటి శిక్షణను ఇస్తున్నటువంటి రెజొనెన్స్ శ్రీనగర్ స్కూల్ యాజమాన్యాన్ని అభినందిస్తూ జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు కూడా శ్రీవల్లి ఎన్నిక కావాలని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ శ్రీవల్లిని అభినందించి, మాట్లాడుతూ పనిలో ఉండే తల్లిదండ్రులు తమ పిల్లల సంరక్షణను పర్యవిక్షించుకునేటందుకూ సాంకేతిక పరిజ్ఞాన ంతో సెన్సార్ల సహాయ ంతో వారి ఆరోగ్య స్థితిని తెలుసుకునేటందుకు వీలుగా రూపొందించిన బేబి మానిటరింగ్ సిస్టం ప్రాజెక్ట్ జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ప్రథమ స్థానంలో నిలచి, దక్షిణ భారతదేశ వైజ్ఞానిక ప్రదర్శనకు ఖమ్మం జిల్లా నుంచి రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థిని డి.శ్రీవల్లి ఎన్నిక కావడం ఎంతో గర్వకారణం అంటూ విద్యార్థులను నూతన ఆవిష్కరణల వైపు నడిపిస్తూ విద్యాభోదన చేస్తున్న యాజమాన్యాన్ని, ఉపాధ్యాబృందాన్ని అభినందించి జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎన్నికై ఖమ్మం జిల్లా కీర్తిని చాటాలని ఆశీర్వదించారు .రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ ఉన్నత ఆశయాలతో నాణ్యమైన విద్యా ప్రమాణాలతో విద్యార్థులలో దాగిన అంతర్గత శక్తులను వెలికితీస్తూ విద్యను సామాజిక సమస్యలకు పరిష్కారాలను చూపే విధంగా నూతన ఆవిష్కరణలకు అనుకూలంగా విద్యాభోదన చేస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్దే ధేయ్యంగా కృషి చేస్తున్నామని తెలియజేస్తూ బేబి మానిటరింగ్ సిస్టం ప్రాజెక్ట్ తల్లిదండ్ర ులు తమ శిశువులకు, ఇంటికి దూరంగా ఉంటూ పనిచేస్తున్న ప్రదేశంనుంచే వారిని సెన్సార్ల ద్వారా పర్యవేక్షించుకుంటూ ధ్కైర్యంగా వారి పనులను చేసుకొవచ్చని తెలియజేశారు.

ఎంతో ప్రతిభతో నూతన ఆలోచనలతో ఈ ప్రాజెక్టును రూపొందించిన డి.శ్రీవల్లిని ఉపాధ్యా యులను అభినందిస్తూ జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు మన ఖమ్మం జిల్లా నుంచి రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థిని ప్రాతినిద్యం వహిం చాలని అభిలాషించారు.ఈ కార్యక్రమంలో రెజొనెన్స్ ప్రధానోపా ధ్యాయులు యం.ప్రసన్నరావు, ఉపాధ్యాయులు శ్రీవల్లికి అభినందనలు తెలియజేసారు.

# రెండు బ్యాగులతో అనుమానంతో ఉన్న వ్యక్తి

### –19 కేజీల గంజాయి పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకుని, గంజాయి ని స్వాధీనం చేసుకున్నారు.సదరు వ్యక్తి ని రిమాండ్ కు తరలించారు.నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ కుమ్మరి పోశెట్టి శనివారం విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు.ఓడిస్సా రాష్ట్రం లోని మల్కాని జిల్లా కు చెందిన సమీరన్ బైరాగి అనే వ్యక్తి శనివారం ఓడిస్సా నుంచి హైద్రాబాద్ కు గంజాయి ని తరలిస్తున్నారు.ఖమ్మం నుంచి కూసు మంచి మండలం లోని పాలేరు బస్టాండ్ కు చేరుకున్నారు. అక్కడ రెండు బ్యాగులతో అనుమానంగా తిరుగుతుండటంతో అప్పుడే ఆ పరిసర ప్రాంతాలలో తనీఖీలు చేసి తిరిగి వస్తున్న ఎక్సైజ్ సీఐ పోశెట్టి తన సిబ్బ ంది కి అనుమానం కలిగింది. వెంటనే సదరు వ్యక్తి దగ్గర కు వెళ్లి బ్యాగ్



లు పరిశీలించగా... అందులో 19 కేజీల గంజాయి ని గురించారు .వెంటనే అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రాధాకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన చర్చిని ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్.**

పరమత సహనానికి భారతదేశం మారుపేరని, అన్ని మతాలను ఆదరించి సోదరభావంతో కలిసిమెలిసి జీవించే ప్రజలు భారతీయులనీ వైరా శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామం లో నూతనంగా నిర్మించిన చర్చిని స్థానిక ప్రజలతో కలిసి ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విభిన్న మతాలు, కులాలు, సంస్కృ తులకు నిలయమైన భారతదేశంలో ప్రజలందరూ పరమత సహనం పాటిస్తూ జీవనం సాగించడం దేశం యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తు ందన్నారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ



సోదరులు, పాస్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్‌కు బేబీమూన్ విద్యార్థుల ఎంపిక



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఇండియన్ బ్రిలియంట్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించచన పోటి పరీక్షల్లో బేబీ మూన్ విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కేసా భాస్కర్ మాట్లాడుతూ మా విధ్యా సంస్థలో చదువు తో పాటు ఇతర సమకాలిన అంశాల పట్ల ఆసక్తి కనబరచ టానికి మా ఉపాధ్యాయ బృందం తర్ఫీదు ఇస్తుంటారని తెలియ జేశారు. గతంలో మా విద్యా సంస్థ నుండి ప్రపంచ వ్యాప్తంగా అనేక వేల మంది విద్యార్థులు ఇంజినీర్లు, డాక్టర్లు, సైంటిస్టులగా స్థిరపడ్డారని భవిష్యత్తులో కూడా ఈ పోటీ ప్రపంచంలో మా విద్యార్థులను ఉన్నత స్థాయిలో స్థిర పడటానికి, సంస్కార వంతమైన సమాజంలో భాగ స్వాములని చేయటానికి మాతో పాటు మా అధ్యాపక బృందం కృషి చేస్తుందని తెలిపారు. జనవరి 28న ఎస్.బి.ఐ టి కాలేజీలో జరగపోవు రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల్లో పాల్గొంటున్న విద్యార్థులందరినీ పాఠశాల కరస్పాండెంట్ కేసా వీరన్న అభినందిం చారు. ఈ యొక్క పోటీ పరీక్షలను నిర్వహిస్తున్న ఒలంపియాడ్ డైరెక్టర్ అంతోటి రామకృష్ణను ప్రత్యేకంగా అభినందించారు.

# సత్తుపల్లి టౌన్ సిఐగా టి.కిరణ్..

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**



సత్తుపల్లి టౌన్ సిఐగా టీ. కిరణ్ నియమితులయ్యారు. ఈ మేరకు వరంగల్ డి ఐ జి కార్యాలయం నుంచి శనివారం ఉత్తర్వులు వెలువడ్డాయి.ఇక్కడి టౌన్ సీఐ జే. మోహన్ బాబు వరంగల్ డీఐజీ కార్యాలయం కు బదిలీ అయ్యారు.భూపాల్ పల్లి జిల్లా, జేఎస్ మహాదేవపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న కిరణ్ సత్తుపల్లిలో బాధ్యతలు తీసుకోబోతున్నారు.

# బిఆర్ పురం విద్యార్థుల ప్రతిభ



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్.**

మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి ప్రతిభ పోటీ పరీక్షల్లో బురద రాఘవాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు యలమందల నందిని, కమ్మగంటి మహిమ,బానోత్ ప్రియాంక లు ప్రథమ స్థానాన్ని పొందారు. విజేతలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఖమ్మం ప్రభుత్వ మాతా శిశు హాస్పిటల్ సూపరింటెండెంట్

### –డాక్టర్ బాబు రత్నాకర్‌కు ఘన సన్మానం

**సూర్య మేజర్ న్యూస్.**



జనవరి 27 ఖమ్మం నగరం ఖమ్మం గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ లో ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్ బి.బాబు రత్నాకర్,స్వర్ణ కుమారి ఖమ్మం మాతా శిశు హాస్పిటల్ కు సూపర్డెంట్ గా ప్రమోషన్ పొందినందుకుగాను డాక్టర్. బాబు రత్నాకర్ స్వర్ణకుమారి లకు యూనిటీ ఆఫ్ మాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చిరు ఆత్మీయ సన్మానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిటీ ఆఫ్ మాల ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు జిల్లా కోశాధికారి చింతమల సుందర్రావు, తురక నాగేశ్వరావు, జమ్మి వీరబాబు,ఎజ్జు ఏలియా కామ సామిల్, తదితరులు పాల్గొని డాక్టర్ బాబు రత్నకర్ ను సన్మానించడం జరిగింది,.

# రోడ్డు నిబంధనలు పాటించండి - ప్రమాదాలు నివారించండి

### - ఆర్టీవో విజయలక్ష్మి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాలు అరికట్టి సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలని ఆర్టీవో విజయలక్ష్మి సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను రవాణా శాఖ అధికారులు ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండలం ముత్తగూడెం అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్పోస్ట్ వద్ద మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా నియమ నిబంధన పట్ల వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యాలను చేరుకోవాలని ఆకాశించారు. హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించడం ద్వారా ప్రమాద ఘటనలలో ప్రాణాపాయం తప్పుతుందని ఆమె తెలిపారు. వాహన డ్రైవర్లకు కచ్చితంగా లైసెన్సు కలిగి ఉండాలని లైసెన్సు లేని ప్రయాణం, సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ నేరమని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. అతివేగం, రోడ్డు నిబంధనలు పాటించకుండా వాహనాలు నడపడం ద్వారానే అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాలు అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా రవాణా శాఖ సిబ్బంది, వాహనదారులతో రోడ్డు నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. వాల్ పేపర్లను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో సిబ్బంది సయ్యద్ బడేసాహెబ్, బి బి ఏ నరేష్, సిహెచ్ వెంకటేశ్వర్లు, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# బాల ఉగ్రనర్సింహస్వామిని దర్శించుకున్న ఎం.ఎల్.ఏ మట్టా దంపతులు



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

నల్గొండ జిల్లా,కోదాడ నియోజకవర్గంలోని ఎర్రవరం బాల ఉగ్ర నర్సింహా స్వామి వారిని సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి, దయానంద్ విజయ్ కుమార్ దంపతులు శనివారం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.నియోజకవర్గంలోని ప్రజలు ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలతో ఉండాలని,నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపేందుకు కావల్సిన శక్తిని తమకు ఇవ్వాలని కోరుకున్నట్లు తెలిపారు.స్వామి వారిని దర్శనానికి విచ్చేసిన ఎం.ఎల్.ఏ దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి,స్వామి వారి శేష వస్త్రాలను అందజేశారు.

# మంత్రి పొంగిలేటిని సన్మానించిన ఐఎన్‌టియూసి ఉపాధ్యక్షులు రజాక్, పితాంబరం





కొత్తగూడెంసింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం ఏరియా,కార్పొరేట్ ఐఎన్ టియూసి వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన రజాక్, పితాంబరం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ మీద నమ్మకంతో తమను వైస్ ప్రెసిడెంట్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.సింగరేణిలో కార్మికుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో పని చేస్తామనిఐ ఐఎన్ టియూసి నిర్ణయాలను తూ.చా తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు. అనంతరం పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి, ఐఎన్‌టియూసి కి పేరు తెచ్చేలాగా పనిచేయాలని, ప్రతిక్షణం కార్మికపక్ష వహించాలని కోరారు. ఎలాంటి సందర్భంలోనైనా కార్మికులకు సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరిస్తామని, సింగరేణి అభివృద్ధికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

# కిన్నెరసాని మంచినీటిని ప్రతీరోజు సరఫరా చెయ్యాలి



**–బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్**

కొత్తగూడెంటౌన్, సూర్య (మేజర్ న్యూస్)– జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీలో కిన్నెరసాని మంచినీటిని ప్రతీరోజు సరఫరా చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పట్టణంలో రోజుల తరబడి కిన్నెరసాని తాగునీరు రాక మంచినీటి కోసం ప్రజలు అల్లాడుతుంటే ఎమ్మెల్యే,మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్నారని,మున్సిపల్ పాలకపక్ష ప్రజాప్రతినిధులు ప్రజాసమస్యల కోసం కాకుండా కాంట్రాక్టర్ల కోసం,కుర్చీల కోసం పాకులడుతున్నరని విమర్శించారు.కిన్నెరసాని రెండవ పైపు లైన్ పనుల్లో జరుగుతున్న జాప్యంపై కలెక్టర్ చొరవ తీసుకొని శుద్ధమైన మంచినీటిని ప్రతీరోజు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,అసెంబ్లీ అధ్యక్షుడు చేనిగరపు నిరంజన్ కుమార్, సందీప్, నౌతన్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలి



**–డిఐజి(ఎస్ఐబి)సుమతి**

**–జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం**



కొత్తగూడెం క్రైమ్ ,సూర్య (మేజర్ న్యూస్)– రాబోయే పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిఐజి ఎస్ఐబి) సుమతి అన్నారు. శనివారం భద్రాచలంలోని సారపాక ఐటిసి గెస్ట్ హౌస్ లో జిల్లా పోలీస్ అధికారులతో డిఐజి (ఎస్ఐబి) సుమతి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ముందుగా హైదరాబాదు నుండి ఐటీసీ గెస్ట్ హౌస్ నకు చేరుకున్న డిఐజి ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు స్వాగతం పలికారు.అనంతరం సమీక్షా సమావేశంలో పాల్గొన్న డిఐజి జిల్లా ఎస్పీ రోహిత్ రాజుని జిల్లాలోని ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. పార్లమెంటు ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు నిషేధిత మావోయిస్టుల కదలికలపై సమాచారాన్ని సేకరిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.జిల్లా సరిహద్దుల్లో చెక్పోస్టులను ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు చేపట్టాలని తెలిపారు. సిఆర్‌పిఎఫ్ బలగాలతో సమన్వయం పాటిస్తూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఎస్ఐబి ఎస్పీ బి.రాజేష్, 81బెటాలియన సిఆర్‌పిఎఫ్ కమాండెంట్ మనీష్ కుమార్ మీనా,141 సిఆర్‌పిఎఫ్ కమాండెంట్ రితేష్ థాకూర్,కొత్తగూడెం ఓఎస్డి టి.సాయి మనోహర్,భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్, 151బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ అయోధ్య సింగ్, డిఎస్పీలు వెంకటేష్, రాఘవేంద్రరావు, రమణ మూర్తి , సిఐలు,ఎస్సైలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ బాలాజీ కళ్యాణం..





అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్.) – మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం బాలాజీ కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకం, పుష్పార్చన, అష్టోత్తరం, గోత్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో బాలాజీ వేంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని సంప్రదాయ రీతిలో , మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో జరిపించారు. స్వామివారి కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## నూతన యస్ఐ సాయికిశోర్ రెడ్డిని కలసిన యువనాయకుడు గోపి శాస్త్రీ.



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సాయి కిషోర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చామర్తి గోపి శాస్త్రి ఆధ్వర్యంలో నూతన ఎస్సైను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కక్కిరాల రమేష్, మాజీ సర్పంచ్ ఆంగోతు బాలాజీ, పసుమర్తి పెద్దబాబు, తదితరులు ఉన్నారు.

## జిల్లా గ్రంధాలయ సంస్థ సర్వసభ్య సమావేశం

కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్ న్యూస్) – జిల్లా గ్రంధాలయ సంస్థ భద్రాద్రి కొత్తగూడెం నందు శనివారం పర్సన్ ఇంచార్జీ స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ మధుసూదన్రాజు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. 2024–25 బడ్జెట్ తో పాటు గ్రంధాలయ అభివృద్ధికి సంబందించిన పలు అంశాలను తీర్మానించడం జరిగిందని చెప్పారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల నుండి రావాల్సిన సెస్ బకాయిల వివరాలపై నివేదిక అందచేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో డిపిఆర్వో శ్రీనివాస్, డిపిఓ రమాకాంత్, జిల్లా విద్యాశాకాదికారి వెంకటేశ్వర చారి, జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి ఏ మంజువాణి, ఆఫీస్ ఇన్చార్జి యం.నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న గ్రంధాలయాన్ని పరిశీలించారు.



# వాగులో పైపులు పరిచి వాగును మూసేస్తున్న వైనం..





**– ఎమ్మెల్యే సొంత ఊళ్ళో రైస్ మిల్ యజమాని నిర్వాహకం**

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – రైస్ మిల్లుకు స్థలం కొరకు ఏకంగా దానికి సమీపంలో ఉన్న వాగును మూసేస్తున్న వైనం టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామంలో జరిగింది. కోయగూడెం గ్రామంలో ఒక రైస్ మిల్ ఉంది. దానికి వెనుకాలే ఒక వాగు ఉంది. వర్షాకాలంలో నీరు ప్రవహించి సమీపంలోని మరో వాగులో కలుస్తాయి. మిల్లు యజమాని 200 మీటర్ల వరకు పెద్ద పెద్ద సిమెంట్ పైపులు పరిచి ట్రాక్టర్లతో గ్రావెల్ పోయిస్తుండటంతో స్థానికులు టేకులపల్లి తహసీల్దార్కు ఫిర్యాదు చేశారు. వెంటనే తహసీల్దార్, ఆర్ఐ ని, పోలీసులను పంపారు. ఆర్ఐ అక్కడకు వెళ్లి విచారణ చేయగా మిల్లు యజమాని స్థలం పెంచుకునేందుకు అలా చేశారని తేలడంతో వెంటనే ఆ పనులను నిలిపి వేశారు. ఆ వాగు పూడ్చడంతో సమీపంలో ఉన్న హరిజన వాడకు వర్షాకాలంలో ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు ఆర్ ఐ కి వివరించారు. ఈ ఆక్రమణ వ్యవహారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సొంత గ్రామం కావడం విశేషం.

## చకుముఖి పోటీలలో దమ్మపేట జడ్పీహెచ్ఎస్ విద్యార్థినులకు ప్రథమ బహుమతి..



దమ్మపేట, సూర్య(మేజర్న్యూస్) – జ్ఞాన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ మండల స్థాయి పోటీలను స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థినీలకు చెకుముకి టాలెంట్ టెస్టులు నిర్వహించగా ప్రథమ స్థానంలో దమ్మపేట జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థినిలు షేక్ నాసియ, ముక్తేశ్వరి, రాగ అన్వితలు బహుమతులను అందుకున్నారు. ఈ క్రమంలోనే ద్వితీయ స్థానంలో మల్కారం గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు నిలిచి బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, ఉపాధ్యాయులు ఎస్కే మస్తాన్ వలి, చిన్ని, జ్ఞాన విజ్ఞాన కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతంకు కృషి చేయాలి




టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పార్టీ బలోపేతం కు కృషి చేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సభ్యుడు గుగులోతు రామ్ చందర్ అన్నారు. గ్రామస్థాయి నుంచి కార్యకర్తలు సభ్యత్వము పూర్తిచేసుకుని గ్రామ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. శనివారం సిపిఐ మండల ముఖ్యుల సమావేశం జరిగింది. అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ పార్టీ పొత్తుతో అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలు అమలుకు కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న ఎంపీ మరియు స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ క్యాడర్స్ సిద్ధంగా ఉండాలని, పార్టీ సభ్యత్వం త్వరగా పూర్తి చేసుకోవాలని, కమిటీ నిర్మాణం చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు గుగులోతు శ్రీను, వాసం భద్రయ్య, అయిత శ్రీరాములు, బానోతు వీరన్న, తేజావత్ లక్ష్మణ్, వాసం నరేందర్, తేజావత్ మధు, జాటోత్ భోజ్య, సోని, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## సాయిల నరసింహారావును అభినందించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో అశ్వరావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి జారే ఆదినారాయణను గెలిపించే దిశలో ముమ్మర ప్రచారం నిర్వహించి అభ్యర్థి గెలుపుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సాయిల నరసింహారావు కృషిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి ప్రశంసా పత్ర అందించిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుండి ప్రశంసా పత్రం అందుకున్న సాయిల నరసింహారావును స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ శనివారం అభినందించారు. రానున్న ఎన్నికలలో కూడా కాంగ్రెస్ అధిష్టానం సూచించిన అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రొయ్యల కుమార్, ఈశ్వర ప్రగడ నాగభూషణం, ఆళ్ల పండు, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



# వైద్య సిబ్బంది నిర్వాకంతో తల్లి బిడ్డల మృతి...

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని తీవ్ర దిగ్భ్రాంతి**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం లోని రావవరం నందున్న మాత శిశు కేంద్ర ప్రభుత్వ వైద్యశాలలో ఈనెల 24న మంగళవారం తల్లి బిడ్డల మృతికి కారణమైన విషాద ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం తో పాటు ఆ కుటుంబానికి తగిన న్యాయం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సాంబశివరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సంబంధిత అధికారులకు ఒక లేఖ ద్వారా తెలియజేశారు. 24వ తేదీ మంగళవారం పురిటి నొప్పులతో ప్రసవానికి వచ్చిన చింతాల సింధు (వయసు 23) మాత శిశు కేంద్రా వైద్య సహాయం అందించడం లో సిబ్బంది అలసత్వం వలన ప్రసవానంతరం తల్లి బిడ్డలు ఇద్దరు మరణించారని సాంబశివరావు ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో భద్రత భరోసా కల్పించడంలో వైద్య సిబ్బంది అలసత్వ ప్రదర్శిస్తున్నారని, ఈ సంఘటన ప్రజలలో ప్రభుత్వ వైద్యశాలపై అపనమ్మకాలను పెంచే ప్రమాదం ఉందని సాంబశివరావు పేర్కొన్నారు. పూర్తి వివరాలను కేంద్రంలోని డిఎంఇ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వారికి తెలియజేసినప్పటికీ వారు ఇంతవరకు స్పందించకపోవడం పట్ల సాంబశివరావు తీవ్ర విస్మయం వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు చేపట్టాలని, బాధిత కుటుంబానికి తగు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ వైద్యశాలలో ప్రసూతి కేంద్రాలపై ప్రజలలో విశ్వాసం, నమ్మకం పెరిగేలా తగిన చర్యలు చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.

## వినియోగదారులు తూకాలలో మోసపోవద్దు



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– వినియోగదారులు వస్తువు కొనుగోలులో మోసపోవద్దని , తూకాన్ని పరిశీలించుకోవాలని జిల్లా తూనికలు కొలతలు శాఖ అధికారి కే మనోహర్ తెలిపారు. శనివారం టేకులపల్లి వారాంతపు సంతలో జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వినియోగదారులు తాము కొన్న వస్తువులను తిరిగి తూకం వేసి వస్తువు యొక్క బరువు సరియైన తూకం ఉన్నదో లేదో పరిశీలించుకోవాలని అన్నారు. తూకం తక్కువున్నట్లు గమనించిన ఆయన వ్యాపారుల నుండి సరైన తూకం ఇప్పించి, వినియోగదారులు తూకాలలో మోసపోవద్దని ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. వ్యాపారస్తులు ఉపయోగించే తూనికలు కొలతల పరికరములను సకాలంలో ముద్ర వేయించుకొని లైసెన్స్ తీసుకోవాలన్నారు. మండలంలో పత్తి, చికెన్ వ్యాపారస్తుల దుకాణాలపై 11 కేసులు నమోదు చేసి,రూ 40 వేలు రాజి (కామ్ పౌండింగ్ ఫీజు) రుసుము విధించినట్లు ఆయన పేర్కొన్నారు.



# మాకు న్యాయం చేయండి

**- ఇల్లు లేకుండా ఇంటి నెంబర్లు ఎలా ఇచ్చారూ...**
**- విచారణ చేపట్టాలని బాధితుల ఆరోపణ**



**బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్)** – ప్రభుత్వం తమకు ఇచ్చిన అసైన్డ్ భూమిని కొందరు దురాక్రమణ చేశారని, ఆ భూమిలో పదేళ్లుగా జామాయిల్ పంట ఉండగా ఇల్లు లేకుండానే ఇంటి నెంబర్లు ఎలా ఇచ్చారో విచారణ చేయాలని.. ఈ విషయంలో కలెక్టరమ్మా మాకు న్యాయం చేయాలని బాధితులు విలేకరుల ఎదుట వాపోయారు. శనివారం మండల పరిధిలోని లక్ష్మీపురం పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన దీక్షలో ఉన్న బాధితులు చిన్నపేరయ్య తన కుటుంబసభ్యులు తాటికొండ ముత్తమ్మ, రాజు, వరలక్ష్మిలతో కలిసి మాట్లాడారు. 1981లో ప్రభుత్వం తన పేరుమీద 4.20 ఎకరాలు అసైన్డ్ పట్టా ఇచ్చారని, అందులో రెండెకరాల భూమి ప్రభుత్వ అవసరాలు అంటే పంటకాలువకు, పంచాయతీరోడ్డుకు తీసుకున్నట్లు తెలిపారు. అయితే మిగిలిన రెండు ఎకరాల్లో ఒక ఎకరం కుమార్తె, కుమారులకు ఇచ్చి జీవన భృతికి ఒక ఎకరంలో 10 ఏళ్ల క్రితం జామాయిల్ వేసినట్లు తెలిపారు. అయితే ఎకరం భూమిలో అసైన్డ్ పట్టాగా ఉన్న భూమిని గ్రామానికి చెందిన ఓ మహిళ రిజిస్ట్రేషన్ చేయించుకుని ఆ భూమిలో ఇళ్లు ఉన్నట్లు చూపించి ఇంటి నెంబర్లు సైతం తెచ్చుకున్నారని, అసలు అసైన్డ్ పట్టాను రిజిస్ట్రేషన్ ఎలా చేశారని... అక్కడ జామాయిల్ పంట ఉండగా ఇళ్లు ఉన్నట్లు చూపి ఇంటి నెంబర్లు ఎలా కేటాయించారని ప్రశ్నిస్తూ దీనికి సహకరించిన అప్పటి పంచాయతీ కార్యదర్శి, అప్పటి అధికారి ఆ మహిళకు సహకరించారని ఆరోపించారు. అప్పట్లో సెక్రటరీ అక్కడ ఇళ్లు ఉన్నట్లుగా ఇంటినెంబర్లు 1-143/5, 1-143/6, 1-143/6/1గా ఉన్నట్లు చూపుతున్నారని, ఈ విషయాన్ని అప్పట్లో అధికారికి ఫిర్యాదు చేయగా ఏకపక్షంగా రికార్డు తయారుచేసి జామాయిల్ చెట్లు ఉన్న చోట ఇళ్లు ఉన్నాయని తయారు చేసిన రికార్డులో సంతకాలు చేయమన్నారని, సంతకాలు చేయకుండా ప్రశ్నిస్తే కేసులు పెడతామని బెదిరించారని వాపోయారు. అయితే దీనికి సంబంధించి హైకోర్టులో రిట్ పిటిషన్ వేయగా 20.01.2024న కలెక్టర్ పరిశీలించి నివేదిక ఇవ్వాలని చెప్పారని తెలిపారు. అయితే కలెక్టర్ ఈ వారంలో అధికారులను పంపి విచారణ చేయిస్తామని తెలిపారని... మేమంతా అందుబాటులో లేకపోతే మళ్లీ తప్పుదోవ పట్టిస్తారని పంచాయతీ కార్యాలయం వద్ద టెంటు వేసుకుని నిరసన తెలుపుతున్నట్లు వాపోయారు. కలెక్టర్ మాకు న్యాయం చేసి మా సమస్యను -పరిష్కరించి ఇల్లు లేకుండా ఉన్నట్లు ఇంటినెంబర్లు కేటాయించిన, దీనికి సహకరించిన జిల్లా అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని చేతులు జోడించి వేడుకుంటున్నారు. బాధితులకు న్యాయం చేయాలని రాములు, శ్రీలత, పొదులకూరి రాములు, రమణ, తూరుపాక శ్రీను, అంజమ్మ, గడ్డం వెంకటేశ్వర్లు, సీత, కొండపల్లి శ్రీను, రమాదేవిలు మద్దతు తెలిపారు.

## ఫిబ్రవరి 16 న ఆల్ ఇండియా సమ్మెను జయప్రదం చెయ్యండి




**- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజ్**

భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – రైతు కార్మిక కర్షకులు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోదీ పాలనకు వ్యతిరేకంగా జరుగుతున్న నష్టం పై ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా సమ్మెలో అన్ని వర్గాల కార్మికులు కర్షకులు రైతులు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఎస్, బాలరాజు పిలుపునిచ్చారు. భద్రాచలం రెడ్డి భవన్ లో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్గ సమావేశం ఎండీ యూసుఫ్ అధ్యక్షతన నిర్వహించారు. శనివార%శీ% జరిగిన సమావేశమునకు ఎస్ బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు... బిజెపి అధికారంలోకి వస్తే రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ అమలు చేయలేదని నిరుద్యోగ గత 50,000 గరిష్ట స్థాయికి చేరిందన్నారు.. శ్రామికులు నిజవేతనము 20 శాతం తగ్గుతుంది ఆకలి కేకలతో అలమటిస్తున్న దేశము ప్రపంచంలో 125 దేశాల్లో 111 స్థానంలో భారతం ఉన్నది అని మానవ అభివృద్ధిలో 191 దేశాలలో 192వ స్థానములో బాల భారతం ఉన్నదని తెలిపారు... భారతదేశ వెలిగిపోతుంది అని అచ్చా దిన్ అయ్యేగా విశ్వ గురువు ఆత్మ నిర్భయ భారత్. మేకింగ్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చిన హామీ జరగలేదని ఆరోపించారు... కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వము పదేళ్ల పాలనలో దేశంలో కార్మిక కర్షక రైతు సామాన్య ప్రజలని మోసం చేసి బడా పారిశ్రామిక వేతల ప్రయోజనం కోసం మోడీ పరిపాలన సాగుతుందనియన ఆరోపించారు. తెలంగాణా ప్రభుత్వం స్కీమ్ వర్కరల కు కనీసవేతనం 26 వేలు ఇవ్వాలి అని, ప్రభుత్వం పిఎఫ్ ఇన్సూరెన్స్, గ్రాట్యుటి, పెన్షన్. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న ఏఐటీయూసీని తెలంగాణ రాష్ట్రంలో ఆదరించి సింగరేణి ఎన్నికల్లో గెలిపించిన కార్మికులకు ఏఐటియుసి రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహా, ఉజ్జిని రత్నాకర్ రావు, ప్రేమ పావని, సింగ్ నర్సింహా రావు, నరాటి ప్రసాద్, విలాస్, ఏసురత్నం, పల్లా దేవేందర్ రెడ్డి, సమయ్య, విలాస్, యాదయ్య, కరుణకుమారి, ఓమయ్య, ఇమ్రాన్, మేకల శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, స్థానిక సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్, నాయుడు వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రథమ వార్షికోత్సవ సంబరాలు



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రంలోని కాలవ బజారులోని సాయిబాబా ఆలయంలో ప్రథమ వార్షికోత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ఉదయం నుంచే ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగినవి. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేయడం జరిగింది. జగదాంబ బజార్ లో జరిగిన ముగ్గుల పోటీలో మొదటి బహుమతి కన్నేకంటి సంధ్య గెలుచుకోగా ఈ బహుమతిని బొల్లం ఐలయ్య దంపతులు అందించారు. మహాలక్ష్మి స్తంభాల వద్ద జరిగిన ముగ్గుల పోటీలో మొదటి బహుమతిని రమ గెలుచుకోగా ఈ బహుమతిని నంబూరు వెంకన్న దంపతులు అందించారు. సాయిబాబా ఆలయం వద్ద జరిగిన ముగ్గుల పోటీలు ప్రథమ బహుమతిని ఐ ప్రత్యూష గెలుచుకోగా ఈ బహుమతులను శెట్టిపల్లి వెంకటమ్మ కోడిపాక భారతి అందించారు. ఈ బహుమతి ప్రధాన కార్యక్రమాన్ని ఎంపీపీ ముత్తినేని సుజాత, వరలక్ష్మి కన్స్ట్రక్షన్స్ అధినేత వేములపల్లి రమేష్ హర్షిత దంపతులు చేతులు మీదుగా అందించడం జరిగింది. జరిగిన అన్నదాన కార్యక్రమం కొమ్మురాజు గరాటి రాంబాబు సత్య ప్రకాష్ దంపతు లు నిర్వహించారు. సుమారు 100 మంది మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొనగా అందరికీ బహుమతులు అందించడం జరిగింది.

## మద్యం దుకాణం ఎదుట మహిళల ఆందోళన



బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని సారపాక పంచాయతీ పరిధిలో బెల్టుషాపులను రద్దు చేయాలని భద్రాద్రి మహిళా వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలు సారపాకలో మద్యం దుకాణాల వద్ద శనివారం ఆందోళన నిర్వహించారు. పంచాయతీ గ్రామసభలో బెల్టుషాపులు నిర్మూలిస్తామని చెప్పి అమలుచేయడంలేదని డిమాండ్ చేశారు. గుడి, బడి, మసీదు, చర్చి తేడా లేకుండా ఎక్కడపడితే అక్కడ బెల్టుషాపులు ఏర్పాటు చేయడంతో చదవుకునే పిల్లలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బెల్టుషాపులు నిషేధించేంతవరకు ఆందోళన కొనసాగుతుందని మహిళలు ఆరోపించారు. దీనిపై సంబంధిత ఎక్సైజ్ అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు. ఆందోళన చేసిన వారిలో మహిళా వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు కందుల సుజాత, జిల్లా కార్యదర్శి గంపల రవికుమారి, ఉపాధ్యక్షురాలు పాలెపు భవానీ, కోశాధికారి ఎండి.పర్వీన్, ఆర్గనైజర్ పప్పుల జయ, సభ్యులు మాధవి, స్వర్ణలత తదితరులు ఉన్నారు.

## బొమ్మెర రామ్మూర్తి కుటుంబాన్ని పరామర్శించిన యూనియన్ నాయకులు



గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) – ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన సాయినపల్లి గ్రామపంచాయతీ ట్రాక్టర్‌డ్రైవర్ బొమ్మెర రామ్మూర్తి కుటుంబాన్ని శనివారం గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం నాయకులు పరామర్శించారు. కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని అధైర్యపడవద్దని ప్రభుత్వపరంగా రావలసిన బెనిఫిట్స్ విషయంలో పోరాడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి జటంగి వెంకన్న, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు త విడిశెట్టి నాగరాజు, జిల్లా నాయకులు మూడు బిచ్చు, నాగేశ్వరరావు, అన్నాజీ రావు, మాడ వెంకటేశ్వర్లు, ఆర్ మోహన్‌రావు, పరిషిక చంద్రం, నిట్ట అనిల్ కుమార్, నరసింహారావు, సామ్యూల్, గుర్రం విజయ రాజు, పాయం రమేష్, తాటి నారాయణ తదితరులు పాల్గొన్నారు. వీరితోపాటు స్థానిక సర్పంచ్ రామ్మూర్తి, గ్రామ పెద్దలు తోలం సాంబయ్య, బొమ్మెర్ల రాంబాబు, బొమ్మర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో పురస్కారం పొందిన కారదర్శనులను అభినందించిన ఎంపీడీవో

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – మండలంలోని మామిడి గుండాల గ్రామపంచాయతీకి జిల్లాస్థాయిలో గుర్తింపు తెచ్చి పురస్కారం పొందిన కార్యదర్శి తాళ్లపల్లి యాకరాజు ను, ఐటీడీఏ భద్రాచలం వారి పురస్కారం సాధించిన పొలారం కార్యదర్శి ఉప్పు దీప్తిని ఇల్లందు ఎంపీడీవో డి. బాలరాజు, ఎంపీ ఓ చిరంజీవి జిల్లా పురస్కార పత్రాలను అందించి అభినందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మిగిలిన పంచాయతీ కార్యదర్శులు సైతం ఇదే స్ఫూర్తితో తమ ఉద్యోగ ధర్మం నిర్వర్తించాలని వారు కోరారు.




# భద్రాచలంలో అర్ధరాత్రి హోటల్ ధ్వంసం

**-రు.15 లక్షల ఆస్తి నష్టం**
**-నిరసన తెలుపుతున్న హోటల్ భాధితులు**
**- పక్క ప్లాన్‌తో జరిగింది అంటున్న పలువురు**





**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)**–శుక్రవారం అర్ధరాత్రి పక్కా ప్లాన్ తో కొందరు వ్యక్తులు శ్రీ రమ్య హోటల్ రెస్టారెంట్ పై దాడి చేసి ధ్వంసం చేసిన సంఘటన భద్రాచలం పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే భద్రాచలం పట్టణం కొత్తగూడెం రోడ్డులో లారీ ఆఫీస్ పక్కన ఉన్న రమ్య హోటల్ ఫ్యామిలీ రెస్టారెంట్ ఓనర్ కొండ రెడ్డికి, భద్రాచలం పట్టణానికి చెందిన స్థలం యజమాని అతనికి లీజుకు ఇవ్వడం జరిగింది. హోటల్ ఓనర్ స్థలం యజమాని మధ్య మాట్లాడుకున్న మూడు సంవత్సరాల అగ్రిమెంటు కాలం పూర్తి కావడంతో హోటల్ ఒనర్స్,స్థల యజమాని మధ్య మరొక మూడు సంవత్సరాలకు అగ్రిమెంట్ వ్రాయించుకునే క్రమంలో వీరి మధ్య మాటలు నడుస్తుండగా శుక్రవారం అర్ధ రాత్రి హోటల్ యజమాని తమ రెస్టారెంట్‌ను బంద్ చేసి ఇంటికి వెళ్లిన తర్వాత స్థలం యజమాని సుమారు 50మంది వ్యక్తులతో వెళ్లి, తాళాలు బద్ధలుకొట్టి హోటల్ ఫర్నిచర్ ధ్వంసం చేసినట్లు హోటల్ ఓనర్స్ కొండారెడ్డి, రమ్యశ్రీ తెలిపారు. సుమారు రూ 15 లక్షలు ఆస్థి నష్టం వాటిల్లిందని, పక్క ప్లాన్ తోనే మాహోటల్ పై దాడి చేసి మా ఆస్తిని ధ్వంసం చేశారు. తమకు న్యాయం చేయాలంటూ హోటల్ ఎదుట నిరసనకు దిగారు.

**–మద్దతు ప్రకటించిన హోటల్ అసోసియేషన్**

భద్రాచలం హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, వాసు, మధువన్ రెడ్డి తదితరులు మద్దతు తెలియచేస్తు భద్రాచలంలో రమ్యశ్రీ రెస్టారెంట్ మీద కొంతమంది దుండగులు దాడి చేసి కబ్జా చేసినటువంటి సంఘటన నేపథ్యంలో భద్రాచలం పట్టణంలో ఉన్న రెస్టారెంట్లు,హోటల్స్ బంద్ చేస్తున్నట్లు తెలియజేశారు. భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి హోటల్స్ బంద్ ప్రకటించి ,రెస్టారెంట్ యజమానికి న్యాయం జరిగే వరకూ భద్రాచలం పట్టణంలోని హోటల్స్ బంద్ కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ క్రమంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శన కొరకు వివిధ సుధీర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భోజనము టిఫిని సౌకర్యాలు లేనందున భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భద్రాచలం పట్టణ పోలీసులు ఆ సంఘటన ప్రాంతానికి చేరుకొని ఇరువైపులా గొడవలు జరగకుండ చర్యలు తీసుకున్నారు. తరువాత ఏమి జరుగుతుందో ఎదురు చూడవలసిందే.

# అన్ని శాఖ అధికారులు పనితీరు నామమాత్రం

**-విద్యుత్ శాఖ అధికారి తీరు అసలే బాగోలేదు.**
**- సబ్ ఇంజనీర్ పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తా.**
**-అభివృద్ధి పనులు లోపాలు ఉంటే చర్యలు తీసుకోండి**
**-మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ ముత్తినేని సుజాత.**






**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)** – మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీడీవో అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ ముత్తినేని సుజాత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులను అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని ఆమె సందర్భంగా సూచించారు తరచూ విద్యుత్ విద్యుత్ అంతరాయం స్పందించని అధికారులు అంటూ ప్రజా ప్రతినిధులు. మండల పరిధిలో పలు గ్రామాలలో విద్యుత్ రోజుకు అనేకమార్లు వారి ఇష్టం వచ్చినట్లుగా సరఫరా నిలిపివేస్తున్నారని, ఏసిఎల్ సర్వీసులకు తరచూ ట్రాన్స్ఫారం దగ్గర ట్రిప్ అవడంతో రైతులకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని ఈ విషయంపై గత సమావేశంలో విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ సంబంధిత మండల అధికారులు సమావేశం కాకుండా క్రింది స్థాయి ఉద్యోగులను సమావేశాలకు పంపిస్తున్నారని అదేవిధంగా సమావేశానికి హాజరై ప్రజాప్ర ప్రతినిధులు ప్రజల సమస్యలపై అడిగిన సమాధానానికి లైన్ ఇన్స్పెక్టర్ సమాధానం ఇస్తూ సబ్ ఇన్స్పెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానని తెలియజేయడంతో ఈ సమావేశంలో మీరు మాట్లాడవద్దని, తరచూ ఇదే సమాధానం చెబుతూ కాలయాపన చేస్తున్నారని సబ్ ఇంజనీర్ పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని ఆమె అన్నారు.

**–అభివృద్ధి పనులపై పి ఆర్ ఏ ఈ నివివరణ అడిగిన ఎంపీపీ.**

మండల పరిధిలో గతంలో జరిగిన అభివృద్ధి పై ఏ ఏ పంచాయతీలలో నిర్మాణం జరిగిన రోడ్లు వాటికి సంబంధించిన ఏ మేరకు ఎం.బి.లు అయ్యాయని పనుల గురించి వివరణ సంబంధిత పిఆర్ఏని అడగగా ఆయన సమాధానమిస్తూ, మండలంలో సిసి రోడ్లు పలు అభివృద్ధి పనులు నిర్మాణం జరిగిన ప్రాంతాలలో ఒకటి రెండు చోట్ల ఐదు రోడ్లు పూర్తిగా నాసిరకంగా నిర్మాణం చేయడంతో వాటిని తిరిగి పునరుద్ధరణ చేసే వరకు మిగిలిన వాటికి రికార్డ్ చేయమని ఆయన సమావేశంలో వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా కోఆప్షన్ ఎండి షరీపుద్దీన్, మండల కో ఆప్షన్ ఎస్కే ఖదీర్, పంచాయతీ సర్పంచులు స్థానిక ఎంపీటీసీలు, మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన, వ్యవసాయ శాఖ,డిప్యూటీ తహసిల్దార్, పశువైద్యా, మిషన్ భగీర, ఐసిడిఎస్, వెలుగు పంచాయతీ రాజ్ వివిధ శాఖల అధికారులు, ఎంపీడీవో సిబ్బంది పద్మావతి, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి.జె.పి. నూతన కమిటి



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారతీయ జనతాపార్టీకి చెందిన పూర్తిస్థాయి జిల్లా కమిటీతో పాటు అనుబంధ సంఘాలను కూడా జిల్లా కమీటి అధ్యక్షులు కెవి.రంగాకిరణ్ శనివారం ప్రకటించారు. అన్ని విధాలుగా యోచించడమే కాకుండా పూర్తిస్థాయి పార్టీ అభివృద్ధి కోసం పనిచేసే నాయకులను, కార్యకర్తలను ఎంపిక చేయడం జరిగింది. భవిష్యత్తులో జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల నుండి మండల, పట్టణాల్లో పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేసేందుకు సదరు కమిటీల సభ్యులు పనిచేస్తారని ఆయన తెలిపారు. ఉపాధ్యక్షులుగా యర్రంరాజు బెహరా– భద్రాచలం, జడే వరప్రసాద్ –కరకగూడెం, బిజ్జం శ్రీనివాసరెడ్డి –సారపాక, పసుమర్తి సతీష్ –భద్రాచలం, జి.రామచంద్ర నాయక్ –ఇల్లందు, జిల్లా ప్రధాన కార్యదర్శిలుగా చింతలచెర్వు శ్రీనివాస్‌రావు –పాల్వంచ, మడివి రవి –దమ్మపేట, తాటిపాముల ఐలయ్య–అశ్వాపురం, జిల్లా కార్యదర్శిలుగా కణితి లక్ష్మీ – దుమ్ముగూడెం, బానోత్ విజయలక్ష్మీ– కొత్తగూడెం, భైరి నిర్మల– కొత్తగూడెం, ముత్యల వెంకట్వేర్లు –మణుగురు, కార్యలయ కార్యదర్శిగా కొండి ప్రవభకర్ –పాల్వంచ, ఎస్‌విటి కొండ–అశ్వరావుపేట, యువ మోర్చా కొమ్ము వంశీ కుమర్ – కొత్తగూడెం, మహిళా మోర్చా చిర్ర సరస్వతి–బండారిగూడెం ఒ.బి.సి మోర్చా– బిట్రగుంట, క్రాంతి కుమార్– చర్ల, యస్.సి మోర్చా దోమల రమేష్– బూర్గంపాడ్, యన్.టి మోర్చా బోడ సురేంద్రర్ నాయక్–ఇల్లందు, మైనారటి మోర్చా మహ్మద్ సలీమ్–కొత్తగూడెం, జిల్లా అధికార ప్రతినిదులుగా పోనిశెట్టి వెంకటేశ్వర్లు–పాల్వంచ, దోమల మహేశ్వర్– ఇల్లందు, శ్రీరామ్ చంద్రయ్య –కరకగూడెంను ఎంపిక చేసినట్లు రంగాకిరణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియచేశారు.

## పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం వద్దు

**– ఎంపీఓ వెంకటేశ్వరరావు**

పినపాక,సూర్య (మేజర్ న్యూస్) – గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుద్ధ పనులపై నిర్లక్ష్యం వహించవద్దని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. శనివారం ఆయన పినపాక మండలం, తోగ్గుడెం, పినపాక గ్రామపంచాయతీలను పరిశీలించారు. గ్రామపంచాయతీలో పరిధిలో తాగునీటికి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని స్థానిక సెక్రటరీలను ఆదేశించారు. రానున్న వేస్తున్న దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు గ్రామపంచాయతీ పరిధిలో చెత్తను సేకరించాలని సూచించారు. రోడ్లకు నర్సరీలోని మొక్కలను రక్షించాల్సిన బాధ్యత గ్రామపంచాయతీలపై ఉందన్నారు. తాగునీరు అవసరం ఉన్నచోట గ్రామపంచాయతీ ట్రాక్టర్ల సహాయంతో నీటిని అందించాలన్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో సమస్యలు తమ దృష్టికి వస్తే పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సెక్రటరీలు కృష్ణమూర్తి, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



# తలసేమియ రహిత సమాజమే సంకల్ప ధ్యేయం

**-స్వచ్ఛంద సంస్థలకు అందరి సహకారం ఉండాలి**

**-అవగాహన సదస్సులో సంకల్ప సభ్యులు అనిత**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

పిల్లల జీవితకాలాని చిన్న తనంలోనే అరించి వేస్తున్న తలసేమియా వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించడమే సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ధ్యేయమని, ఈ వ్యాదిని నివారించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సంస్థ ఫౌండర్ మెంబర్ ప్రొద్దుటూరి అనిత పేర్కొన్నారు. శనివారం ఖమ్మంలోని పులిపాటి నర్సింగ్ కళాశాలలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధి పై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ నాగజ్యోతి అధ్యక్షతన జరిగిన సదస్సులో అనిత మాట్లాడుతూ తలసేమియా వ్యాధికి పూర్తి చికిత్స లేదని, రక్తం, మందులు ఇచ్చి చిన్నారుల జీవితకాలాని పెంచవచ్చు అన్నారు. ఇద్దరు తలసేమియా వాహకులు, మేనారిక వివాహలు చేసుకోవడం ద్వారా ఈ వ్యాధి వస్తుందన్నారు. వివాహం చేసుకునేముందు హెచ్.బి.ఏ2 (ఎలెక్టరోఫారెసిస్) టెస్ట్ చేయించుకోవాలని సూచించారు. తలసేమియా పిల్లలకు ప్రతి 20 రోజులకు ఒక్కసారి రక్తం ఎక్కించాల్సి ఉందన్నారు. ఈ వ్యాధి వచ్చిన పిల్లలు మానసికంగా ఎదుగుతున్నా శారీరకంగా



ఎదుగుదల ఉండడం లేదన్నారు. ప్రతి నెలకు రెండుసార్లు రక్తం ఎక్కించుకుంటున్న చిన్నారులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజల్లో తలసేమియా పై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విద్యార్థులు తలసేమియా వ్యాధిపై గ్రామాల్లో, స్నేహితులతో చర్చించి అవగాహన కల్పించాలని కోరారు. తలసేమియా చిన్నారులను ఆదుకునేందుకు విద్యార్థులు ముందుకు రావాలని పిలిపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, కోశాధికారి పి.రవిచంద్ర, కళాశాల అధ్యాపకులు స్వప్న, డాక్టర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్తు రంగంలో కార్మికులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణం పరిష్కరించాలి

**-కనీస వేతనాలు లేని పీసు రేటు అన్ మాన్ కార్మికులకు కనీస వేతనాలు అందజేయాలి**

**-ఎన్ స్పీడీసీఎల్ పరిధిలో సమస్యలు తక్షణమే పరిష్కరించాలి**

**-టిఎస్ యుఈఈయు - సిఐటియు యు డిమాండ్**

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

జనవరి 27 ఖమ్మం టిఎస్ యుఈఈయు - సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కె.ఈశ్వరరావు సిఐటియు ఖమ్మం జిల్లా ఖమ్మం ప్రధాన కార్యదర్శి కళ్యాణపు వెంకటేశ్వరరావు కంపెనీ కార్యదర్శి ఎం. ప్రసాద్, జిల్లా అధ్యక్షులు బి.పుష్ప రాణి, కార్యదర్శి కామినేని నాగేశ్వరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ దొడ్డ వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరీ ని క్యాలెండర్లో ఆవిష్కరించినారు. ఈ సమావేశంలో డివిజన్ నాయకులు పీసీఏ మీటర్ రీడింగ్ కార్మికులు, అర్టిజన్, అన్ మాన్ ఎస్ఎంపీ, జేఎల్ఎం, ఎల్ ఎం., ఎల్ ఐ, యుడిసి, జేఏఓ,




ట్రాన్స్కో సిబిడి తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు ఈ సమావేశంలో పలు డిమాండ్లను చేయడం జరిగింది ముఖ్యంగా పసు రేటు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని ఆర్టిజన్ కార్మికులను పర్మినెంట్ చేయాలని 2014 బ్యాచి జేఎల్ఎం కార్మికులకు ఏరియర్ ఇవ్వాలని ఎన్స్పీడీసీఎల్ లో ఖాళీ అయిన పోస్టులను భర్తీ చేయాలని ఆగిపోయిన ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని అందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని సబ్ స్టేషన్ మరియు ఫీల్డ్ లో కార్మికుల కొరతను పూరించాలని రిటైర్ అయిన కార్మికులను మరల నియమించకుండా ఆ స్థానంలో అర్హత కలిగిన మీటర్ రీడర్లో బిల్ కలెక్టర్లు అనుమాన్ కార్మికులను నింపాలని రాబోవు ఉద్యోగ నోటిఫికేషన్ వీరికి అవకాశం కల్పించాలని సమావేశం డిమాండ్ చేసింది మరియు విద్యుత్ ఉద్యోగులకు తక్షణం డిఏ ఇవ్వాలని సమావేశం తీర్మానం చేసింది.

# చెకుముకి పోటీల్లో సత్తా చాటిన లక్ష్యా టాలెంట్ స్కూల్

**- జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి పోటీలు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలలో లక్ష్యా టాలెంట్ వివిఎం బంజర్ స్కూల్ విద్యార్థులు టెన్త్ క్లాస్ విద్యార్థి ఇ. ప్రేమ్చంద్, నైన్త్ క్లాస్ విద్యార్థి బి. శాంతన్, ఎయిత్ క్లాస్ విద్యార్థి డి. నాగ భార్గవ్ లు మండల స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పెనుమల్లి మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో తెలుగు మీడియం విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ కుప్పెనగుంట్ల, ఇంగ్లీష్ మీడియం విభాగంలో ఎంజెపిటిబిసిడబ్ల్యుఆర్ఎస్ కుంచిపర్తి, ప్రైవేటు పాఠశాల విభాగంలో లక్ష్య టాలెంట్ స్కూల్ వియం బంజర్ విద్యార్థులు ప్రతిభను చాటి ప్రథమ బహుమతులను సాధించారు. త్వరలో జరగబోయే జిల్లా స్థాయి చెక్కిముకి టాలెంట్ టెస్ట్ లో పాల్గొని ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో అందవిస్వాసులు రూపుమాపి విద్యార్థులు చైతన్య వంతులుగా తీర్చిదిద్దేందుకు జన విజ్ఞాన వేదిక ఎంతో కృషి చేస్తుందని వివి రామారావు తెలిపారు. ప్రదమ



బహుమతి పొందిన విద్యార్థులకు పాఠశాలల అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి. వీరాస్వామి, వి. సోమ్లానాయక్, కే ఎస్ ఎస్ రాజు, బి రామారావు, ఎస్. పుల్లారావు, ఎల్. బంగారం, నరసింహ నాయక్, సిహెచ్ సత్యనారాయణ, పాలగాని ఈశ్వర్, మల్లేశ్వరి, పాఠశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యత కలిగిన వారు బాధ్యత మరసి మమ్ము బాదిస్తున్నారు

**-భూ కబ్జా చేస్తున్నారు.... అడిగితే చంపుతామని బెదిరిస్తున్నారు**

**-మంత్రులకు,పోలీస్ అధికారులను వేడుకుంటున్న బాధితులు**

**-సోషల్ మీడియా లో వైరల్ గా మారిన రైతు కుటుంబం వ్యధ**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

తమ భూమి ని కబ్జా చేయటమే కాకుండా....తమ ను చంపుతామని బెదిరిస్తున్నారని ఓ బాధితుడు జిల్లా కు చెందిన మంత్రులను,జిల్లా, రాష్ట్ర పోలీస్ అధికారులను వేడుకుంటున్న వీడియో శనివారం వైరల్గా మారింది. బాధితుడు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా,నేలకొండపల్లి మండలం లోని చెన్నారం గ్రామానికి చెందిన నల్లమల్ల రామారావు అనే రైతు కు చెందిన భూమి ని అదే గ్రామానికి చెందిన కానిస్టేబుల్ కుటుంబం తమ భూమిని అక్రమిస్తున్నారని ఆరోపించారు. ఆక్రమణ ను అడ్డుకునేందుకు వెళ్లిన తమ పై దాడులు చేయటానికి దూసుకవస్తున్నారని ఆరోపించారు. కానిస్టేబుల్ కావటంతో తమకు న్యాయం జరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే జిల్లాకు చెందిన మంత్రులు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తుమ్మల నాగేశ్వరరావు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిలతో పాటు పోలీస్ అధికారులు డిఐజి కమిషనర్లకు వేడుకుంటూ వీడియోను చేశారు. ప్రజా ప్రతినిధులు కలెక్టర్ పోలీస్ అధికారుల కాళ్లు మొక్కుతా అంటూ దీనంగా వేడుకొంటూ చేసిన వీడియో వైరల్ గా మారింది. పొలం దగ్గరకు వెళ్తే హత్య చేస్తారని భయంగా ఉందని వాపోతున్నారు. తమకు న్యాయం చేయాలని కోరారు.

# ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సులు ఉత్తీర్ణులైన వారికి క్లినికల్ శిక్షణ

**-జిల్లాఇంటర్మీడియట్ విద్యాధికారి కే.రవిబాబు**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం జిల్లాలో ఇంటర్మీడియట్ ఎం.ఎల్.టి ఒకేషనల్ కోర్సులో మార్చి- 2019 సంవత్సరం నుండి ఉతీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు ఒక సంవత్సరం క్లినికల్ శిక్షణ జిల్లా కేంద్రంలోని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు ఇవ్వనున్నట్లు ఇంటర్మీడియట్ విద్యాధికారి కే.రవిబాబు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ శిక్షణకు ఎంపికైన విద్యార్థిని, విధ్యార్థులు మాత్రమే రు. 1000.00 లు ఆసుపత్రి వారి పేరు మీదా డి.డి. రూపంలో చెల్లించవలసి ఉంటుందని ,గతంలో ధరఖాస్తు చేసుకోని, ఎంపిక కానీ వారు కూడా తాజాగా ధరఖాస్తు చేసుకోవచ్చునని ,ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు తమ బయోడేటా ఫారంతో పాటు రు.10.00 లు పోస్టల్ స్టాంప్పు అతికించిన స్వంత చిరునామా గల కవరును జతపర్చాలని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయం, కొత్త కలెక్టరేట్, వెంకటాయపాలెం, ఖమ్మం 507318 నందు ది. 05-02- 2024 సాయంత్రం ఐదు గంటలలోపు సమర్పించాలని కోరారు.

# బాలల మనో వికాసానికి విద్యతో పాటు మానసిక ఉల్లాసం కొరకు పిక్నిక్





**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-**

విద్యతో పాటు విద్యార్థులకు అప్పుడప్పుడు మానసిక ఉల్లాసం కొరకు పిక్నిక్, విజ్ఞాన, విహరయాత్రలు చాలా అవసరమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముదిగొండ ప్రధానోపాధ్యాయిని కె.శాంతి అన్నారు. ఈ రోజు ముదిగొండ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ కలసి గ్రామ శివారులో ఉన్న మామిడి తోటలో పిక్నిక్ కు వెళ్ళగా అక్కడ ఆటపాటలతో కొత్త వాతావరణం చోటు చేసుకోవడంతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ముఖ్య అతిధులుగా బాణాపురం కాంప్లెక్సీ ప్రధాన పాధ్యాయులు ఇ. వెంకటరామిరెడ్డి, చిరుమర్రి కాంప్లెక్స్ ప్రధాపాధ్యాయులు ఎన్.వి.కె ప్రసాద్ టిఎస్ యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వి.రాంబాబు, బి. కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు ఎస్.కె. నాజర్, ప్రేమ్ కుమార్, లక్ష్మి, నాగలక్ష్మి, మైత్రి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం ప్రారంభోత్సవాలు







**ఖమ్మం సూర్యప్రతినిధి**

ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామాత్యులు మల్లు భట్టి విక్రమార్క శనివారం చింతకాని మండలం కోదుమూరు గ్రామంలో రూ. 16 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం చేశారు.దీంతోపాటు 1.50 కోట్ల వ్య యంతో నిర్మించిన 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ కు ప్రారంభోత్సవం చేశారు చిన్న మండవ గ్రామంలో 20 లక్షలు నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య భవనానికి నాగులవంచలో 22 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు వేదిక భవనాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రారంభించారు.

# కొణిజర్ల పాఠశాలలో చెకుముకి సంబురాలు..



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలను శనివారం గణంగా నిర్వహించారు .స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన చెకుముకి సైన్స్ సంబురాలు కార్యక్రమానికి ఎం ఈ ఓ శ్యాం సన్ ప్రారంభించారు.వివిధ పాఠశ ాలకు సంబంధించిన విద్యార్థులు ట్యాలెంట్ టెస్ట్ పరీక్షలో పాల్గొని తమ ప్రతిభను కనపరిచారు.ఇంగ్లీష్ మీడియ0 విభాగంలో తనికెళ్ల కు ప్రదం బహుమతి సాధించగా,టి ఎస్ ఈ ఎం ఆర్ ( ఏకలవ్య) ద్వితీయ బహుమతి సాధించారు,ఎం జె పీ బీసీ వెల్ఫేర్ విద్యార్థులు తృతీయ బహుమతి ని కైవసం చేసుకున్నారు.తెలుగు మిడియం విభాగంలో తుమ్మలపల్లి, సింగరాయుపాలెం, గుబ్బగుర్తి పాఠశాల విద్యార్థులు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహు మతులు సాధిం చారు.ప్రవేట్ పాఠశాలకు సంబంధించి సేంట్ ఆలోషియస్ (తనికెళ్ల) పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవగా కార్తీక్ పాఠశాల (పల్లిపాడు)విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా ఎం ఈ ఓ శ్యా%శీ%సన్, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ.. ట్యాలెంట్ టెస్ట్ లో పాల్గొని తమ ప్రతిభను కనపరచి బహుమతులు అందుకున్న విద్యార్థులకు,పాఠశాల ఉపాధ్యా యులను,గైడ్ ఉపాధ్యా యులను ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమలో సంక్రాంతి. రవి, శివనారాయన, రాజశేఖర్,హనుమ, పుల్లారావు,జాకిరా, రామారావు, వాసు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో విద్యాభ్యాసం కొనసాగించాలి

## -మండల విద్యాశాఖ అధికారి బి రాములు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో జన విజ్ఞాన వేదిక మండల శాఖఆధ్వర్యంలో చెకుకి మండల స్థాయి ప్రతిభా పరీక్షలు శనివారం నిర్వహించారు.పోటీలలో ఆరెగూడెం పాఠశాల ఇంగ్లీషు మీడియం లో ప్రథమ బహుమతి,తెలుగు మీడియంలో పైనం పల్లి పాఠశాల,ఎస్ఎఫ్ఎస్ కొత్తూరు పాం శాలలు ప్రథమ బహుమతి ని సాధించాయి. విజేతలకు బహుమతులు మండల విద్యా శాఖాధికారి బీ.రాములు చేతుల మీదుగా ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు శాస్త్రీయ దృక్పథ ంతో విధ్యాభ్యాసం కొనసాగించాలని సూచిం చారు.విద్యార్థులు మూడ నమ్మకాలకు వ్యతిరే కంగా శాస్త్రీయ విద్యా ను అలవాటు చేసుకో వాలని సూచించారు. మూడ నమ్మకాలను తరివిట్టేందుకు జెవీవీ చేస్తున్న కృషి ప్రశంసనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి



సి. హెచ్. భాస్కర్రెడ్డి,మండల అధ్యక్షుడు సుంతరమోని నాగార్జున,జిల్లా నాయకులు ఈ వెంకటేశ్వరు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డు కేతావత్ సోమ్లాల్‌కు రావడం అభినందనీయం

## – ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఖమ్మం జిల్లా కమిటీ

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**



జనవరి 27 ఖమ్మం నగరం భారతదేశ 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బంజారా ముద్దుబిడ్డ నిగర్వి స్నేహశీలి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కేతావత్ సోమ్లాల్ నాయక్ భగవద్గీతలోని 71 శ్లోకము లను తెలుగు లిపి బంజారా భాషలో అనువదించినందుకుగాను పద్మశ్రీ అవార్డును భారతదేశ రాష్ట్రపతి చేతులు మీదుగా అందుకున్న కేతావత్ సోమ్లాల్ నాయక్ కు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఖమ్మం జిల్లా కమిటీ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడమైనది వారు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్య ఐశ్వర్యాలు ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించుచున్నాము భవిష్యత్తులో బంజారా జాతికి మరిన్ని సేవలు చేయడానికి భగవంతుడు వారికి ఆరోగ్యం ప్రసాదించాలని ప్రార్థించుచున్నాము ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బస్కినాయక్, జిల్లా అధ్యక్షులు రామ్మూర్తి నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తేజావత్తు శివాజీ నాయక్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బానోతు తారా దేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు చంద్ర%శీ%నాయక్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

# ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి......



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానం - 2020 ఉపసంహరించుకోవలని పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3 వ తారీకు న్యూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద వేలాది మందితో జరిగే మహాధర్నా ని విజయవంతం చేయాలని శనివారం కూసుమంచి మండల కేంద్రంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో జేవియర్ కళాశాలలో సెమినార్లు నిర్వహించడం జరిగింది.. అనంతరం జి. మస్తాన్ మాట్లాడుతూ అడ్డు అదుపు లేని విద్య వ్యాపారీకరణ, విద్యా ప్రైవేటీకరణ,విద్యా కార్పోరేటికరణని అమలు చేయడం మోడీ ప్రభుత్వం చేస్తున్నదన్నారు. ఇటీవలే సిబిఎస్ఈ సిలబస్ పేరుతో మహనీయులైన భగత్ సింగ్ అంబేద్కర్ జ్యోతిబాయ్ పూలే రామస్వామి లాంటి వారి జీవితం పాటలను తొలగించింది విద్యార్థి ఉన్నంత చదువులకు వీళ్ళ పేర్లను తీసేయ డాన్ని త్రివేవంగా కనిపిస్తున్నాయి తక్షణమే నూతన విద్యా విధానాన్ని 2020 ను రద్దు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో లేనిపక్షంలో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరి స్తున్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా నాయకులు సాగర్ మండల కార్యదర్శి గోపి జగన్, లోకేష్ ,సాయి ,జగన్, చరణ్, అనుజ, లక్ష్మి, అంజలి సోనియా, వైశాలి పాల్గొన్నారు...